

యాదవ సదర్ మేళాను ప్రభుత్వమే నిర్వహించాలి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్నఅఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైలకోల్ మహేందర్ యాదవ్

సైదాబాద్, అక్టోబర్ 20 : సదర్ పండునను రాష్ట్ర పండుగగా గుర్తించి అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశామని అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్ అన్నారు.

ఆదివారం సైదాబాద్‌లోని గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ, బోనాల పండుగలను రాష్ట్ర అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని, అదే విధంగా దీపావళి మరుసటి రోజు యాదవ సోదరులు జరుపుకునే యాదవ ఆత్మీయ సమ్మేళన సభ సదర్ మేళాను అధికారికంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కోశాధికారి నాయకులు శ్రీశైలం యాదవ్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్, గ్రేటర్ కార్యదర్శి మాణిక్ యాదవ్, సంయుక్త కార్యదర్శి వెంకటేశ్ యాదవ్, గ్రేటర్ కార్యనిర్వాక కార్యదర్శి నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

కాచిగూడ, అక్టోబర్ 20: ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. రేణుక ఎల్లమ్మ దేవాలయ వ్యవస్థాపకుడు సత్యేందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్వార్టర్స్‌లోని రేణుక ఎల్లమ్మ 15వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ..ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఏకాగ్రతతో అమ్మవారిని పూజి స్తే కష్టాలు తొలగి అష్టాఐశ్వర్యాలు సిద్ధిస్తాయని సూచించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను సత్కరించారు. విశ్రాంత ఏసీపీ రాజ్‌కుమార్, కన్నె రమేశ్‌యాదవ్, భీమాగౌని కృష్ణగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాము, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

లాఠీచార్జి చేసిన పోలీస్‌అధికారులను సస్పెండ్ చేయాలి

సుల్తాన్‌బజార్ : సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయం వద్ద జరిగిన లాఠీచార్జికి పాల్పడిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు. కోఠిలోని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న హిందూ భక్తులు, బజరంగ్‌దళ్ కార్యకర్తలపై అకారణంగా లాఠీచార్జి చేయడం ఏమిటని ప్రశ్నించారు. హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. ఈ సమావేశంలో వీహెచ్‌పీ ఉపాధ్యక్షురాలు సునీత, సహకార్యదర్శి భానుప్రసాద్, సుభాష్‌చందర్ పాల్గొన్నారు.

ఘనంగా పద్మశాలీ దసరా మేళా

ఆటోనగర్‌లోని అనన్య ఏకో పార్కులో నిర్వహించిన పద్మశాలీ దసరా మేళాలో మాట్లాడుతున్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్

మన్సూరాబాద్, అక్టోబర్ 20: పద్మశాలీ సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం 22వ పద్మశాలీ దసరా మేళాను ఘనంగా నిర్వహించారు. ఆటోనగర్‌లోని అనన్య ఏకో పార్కులో ఏర్పాటు చేసిన దసరా మేళాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎంపీ, టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్, బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాశ్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. చైతన్యవంతులైన పద్మశాలీలు రాజకీయంగా ఎదిగి చట్టసభల్లో తమ గొంతుకను వినిపించాలన్నారు.

ఒక్కరోజు చేనేత వస్త్రాలు ధరించాలి..

స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులైన పద్మశాలీలకు రాజకీయాలను శాసించే స్థాయి ఉందన్నారు. చేనేత రంగంపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న నేతన్నలకు చేయూత నిచ్చేలా వారంలో ఒక్కరోజు చేనేత వస్త్రాలను ధరించడాన్ని రాజకీయ నాయకులు అలవర్చుకోవాలని సూచించారు. దసరా మేళాను పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్ నేత, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథ్, తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, దసరా మేళా కమిటీ చైర్మన్ కౌకుంట్ల రవితేజ, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, ప్రతినిధులు సీత ఆంజనేయులు, వేముల రాము, రాపోలు సుధాకర్, బురుగు తులసీదాస్, గుర్రం శ్రావణ్ నేత, రావిరాల సంధ్యారాణి పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం

మేయర్ పారిజాత నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

బడంగ్‌పేట, అక్టోబర్ 20 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయారు. కాలనీల్లో ఉన్న సమస్యలను మేయర్‌కు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ సమస్య మేయర్ దృష్టికి కాలనీ వాసులు తీసుకొచ్చారు. కాలనీల్లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మేయర్ హామీ ఇచ్చారు. సమస్యలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం చారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వైద్యం అందుబాటులో ఉండాలి



మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డికి బొకేను అందజేసి సన్మానిస్తున్న డాక్టర్ బి. సౌరభ్ చంద్రారెడ్డి

మన్సూరాబాద్ : పేదలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రైవేట్ దవాఖానల యాజమాన్యాలు కృషి చేయాలని మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. కొత్తపేట, సౌభాగ్యనగర్‌కాలనీ, రాఘవరెడ్డి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓరిన్‌యూరో ఆంక్రోకేర్ సెంటర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. మెరుగైన వైద్యం అందించి ప్రజల మన్ననలు పొందేలా డాక్టర్లు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో దవాఖాన నిర్వాహకుడు, డాక్టర్ బి. సౌరభ్ చంద్రారెడ్డి, డాక్టర్ బి. రాంచంద్రారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కొప్పుల జనార్దన్‌రెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, స్నేహపురికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనంతుల సురేందర్‌రెడ్డి

- ఎల్బీనగర్

పూసల కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

సైదాబాద్, అక్టోబర్ 20 : పూసల కులస్తుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సైదాబాద్ పూసల బస్తీలోని రాష్ట్ర పూసల సంఘం కార్యాలయం ఆవరణలో జరిగింది. స్థానిక పూసల కులస్తులందరూ పాల్గొని ఒక్కరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులస్తులందరూ.. ఆర్థికంగా రాణించటానికి సమన్వయంతో ప్రయత్నాలు చేయాలని నిర్వాహకులు కోరారు. కులానికి, సంఘానికి ప్రతిఒక్కరూ సహకరించనప్పుడే అభివృద్ధి జరగుతుందని, ఆ దిశగా అందరూ ప్రయత్నాలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పూసల సంఘం నాయకులు, కుల పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

పూసల కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు

వివాహ పరిచయ వేదికను జయప్రదం చేయండి

వనస్థలిపురం, అక్టోబర్ 20 : రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వివాహ వేదికను జయప్రదం చేయాలని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చింతపల్లి మంగపతిరావు, అధ్యక్షుడు పోచంపల్లి శ్రీధర్‌రావు కోరారు. నవంబర్ 17న గురుద్వారా సమీపంలోని రామాలయంలో 16వ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నామన్నారు. పూర్తి వివరాలకు 6302454218 లో సంప్రదించాలని సూచించారు.